తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
11జూన్ 2024
సంపుటి : 02
సంచిక :8
పేజీలు : 8
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఆప్‌కు సుప్రీంలో ఊరట

- కార్యాలయం ఖాళీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,
సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీకి ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ఏరియాలో గల ఆప్ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేసేందుకు గతంలో విధించిన గడువును సుప్రీంకోర్టు పొడిగించింది. గతంలో జూన్ 15 లోగా ఆప్ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని గడువు విధించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఇప్పుడు ఆ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించింది. ఢిల్లీలోని -మిగతా 2 లో



# వందేమాతరం ఫౌండేషన్ కృషి అభినందనీయం

- ఏకోపాధ్యాయ పాఠశాలు కొనసాగుతాయి
- 2వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ
- మెగా డిఎస్సీతో టీచర్ల నియామక ప్రక్రియ
- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ప్రోత్సహించాలి
- ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చినవారే
- టెన్త్‌లో పది గ్రేడ్ సాధించిన పిల్లకు సన్మానం





తరంగాలు-హైదరాబాద్,
ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఉద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు రావట్లేదని సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేయొద్దని సంబంధిత -మిగతా 2 లో



## బిజెపిలో సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం

- నడ్డా కేబినేట్‌లో చేరడంతో మారనున్న బిజెపి
- నితీశ్, బాబులను రెచ్చగొడుతున్న ఇండికూటమి
- మీడియాతో మంత్రి కిషన్ రెడ్డి

తరంగాలు-న్యూఢిల్లీ,
బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాఖకూ కొత్త సారథి నియామకం జరగబోతుందన్నారు. మంత్రివర్గ ప్రమాణస్వీకారం పూర్తయిన నేపథ్యంలో పార్టీ సంస్థాగత మార్పులపై త్వరలోనే కసరత్తు చేసి కొత్తవారిని నియమిస్తారని స్పష్టం చేశారు. -మిగతా 2 లో



## తెలంగాణ టిడిపిలోకి మల్లారెడ్డి ?

జోరుగా ఊహాగానాలు ప్రచారం

హైదరాబాద్,
మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలంగాణ తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తన ముఖ్య అనుచరులతో గత రెండు రోజులుగా మల్లారెడ్డి సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తిరిగి సొంతగూటికి చేరే ఆలోచనలో మల్లారెడ్డి ఉన్నట్లు సమాచారం. 2014 వరకు మల్లారెడ్డి టీటీడీపీలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి మంత్రిగా పనిచేశారు. మల్లారెడ్డి సంస్థల చైర్మన్‌గా ఆయన -మిగతా 2 లో



## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

- పలువురికి నోటీసులు ఇచ్చిన చంద్ర ఘోష్ కమిటీ
- విచారణకు రావాలని నిర్మాణ సంస్థలకు ఆదేశాలు

తరంగాలు-హైదరాబాద్,
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్ట్‌ను ఇప్పటికే -మిగతా 2 లో






## పీఎం కిసాన్ విడుదలపై తొలి సంతకం

- బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ
- స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
- ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని

తరంగాలు-న్యూఢిల్లీ,
భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని -మిగతా 2 లో



## బిజెపిలోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- హరీష్ నాయకత్వంలో చేరే యోచన
- కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ వ్యాఖ్యల దుమారం
- అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవన్న హరీష్

తరంగాలు-హైదరాబాద్,
అసలే తెలంగాణ అసెంబ్లీ ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాజీ సీఎం కేసీఆర్‌ను మరింత నిరుగార్చాయి. దాంతో బీఆర్ఎస్ మనుగడపై అటు కాంగ్రెస్, -మిగతా 2 లో



## సోనియా కుటుంబంతో హసీనా భేటీ

ఆత్మీయంగా పకలరించుకున్న నేతలు

న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా సోమవారం ఢిల్లీలో కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హసీనా సోమవారం -మిగతా 2 లో

## కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



తరంగాలు-హైదరాబాద్,
కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు అభినందనలు తెలియజేశారు. విభజన చట్టం అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధుల విడుదలకు కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టుల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రమాణం చేశారు. ప్రధాని తర్వాత ప్రమాణం -మిగతా 2 లో

# ఆప్‌కు సుప్రీంలో ఊరట

(మొదటి తరువాయి)

రౌస్ అవెన్యూ ఏరియాలో ఆప్ ప్రధాన కార్యాలయం ఉన్నది. అయితే ఢిల్లీ హైకోర్టుకు సంబంధించిన మౌలిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు ఆప్ కార్యాలయం ఉన్న ప్రదేశాన్ని హైకోర్టుకు కేటాయించారు. ఈ నేపథ్యంలో జూన్ 15లోగా ఆప్ పార్టీ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు గడువు విధించింది. అయితే ఆప్ అభ్యర్థన మేరకు ఆ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పుపై ఆప్ హర్షం వ్యక్తంచేసింది. సుప్రీంకోర్టు తమ కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిన గడువును మరో రెండు నెలలు పొడించడం సంతోషకర పరిణామమని ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. తాజా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని కేంద్రాన్ని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.'ఆప్ ఢిల్లీ పార్టీ అయినప్పుడు ఒక కార్యాలయం కావాల్సి వచ్చింది. ఆప్ జాతీయ పార్టీగా మారగానే మరో కార్యాలయం అవసరమైంది. దాంతో కేంద్ర ప్రభుత్వం మా కార్యాలయాలకు కావాల్సిన స్థలాలను కేటాయిస్తుందని సుప్రీంకోర్టు చెప్పింది. దాంతో మాకు స్థలాలు కేటాయించాలని మేం కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నాం. కానీ ఇంతవరకు కేంద్రం మాకు ఎలాంటి స్థలాన్ని కేటాయించలేదు' అని భరద్వాజ్ వెల్లడించారు.

# తెలంగాణ టిడిపిలోకి మల్లారెడ్డి ?

(మొదటి తరువాయి)

కొనసాగుతున్నారు. ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో ఆ పార్టీకి జోష్ వస్తుందని మల్లారెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. తనపై కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి దాడులు తగ్గాలంటే అధికారంలో ఉన్న పార్టీలో చేరుతానని తన అనుచరులతో మల్లారెడ్డి చెబుతున్నట్లు తెలుస్తోంది.టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటంతో మల్లారెడ్డి ఈ పదవీపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్రబాబుతో ఉన్న పరిచయాలతో ఆయన టీటీడీపీలోకి వెళ్లనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# కాళేశ్వరంపై విచారణ వేగవంతం

(మొదటి తరువాయి)

చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్ట్‌పై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని.. విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌కు కట్టిన ఏజెన్సీలను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని అన్నారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి కాదని.. ఇంకా సమయం పడుతుందని చెప్పారు. విచారణ వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక, రెగ్యూలర్, ఆర్థిక, అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని.. వాటి పరిశీలన జరుగుతుందని చంద్ర ఘోష్ పేర్కొన్నారు.

# బిజెపిలో సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

ఇండియా కూటమిది దివాళాకోరు రాజకీయమని విమర్శించారు. ప్రధాని ప్రమాణస్వీకారానికి ప్రతిపక్షం రాకపోవడం ఇదే మొదటిసారి అన్నారు. చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌ను ఇండియా కూటమి రెచ్చగొడు తుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు, నితీష్‌తో పొత్తు పెట్టుకున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాణానికి ముందు కొత్త కేబినెట్‌కు మోదీ దిశానిర్దేశర చేశారని.. మంత్రులు నడుచుకోవాల్సిన విధానంపై హితబోధ చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ కేబినెట్‌లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్బంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శు భాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్ధవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గతంలో కూడా ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చానన్నారు. కొందరు రాజకీయంగా తనను విభేదించి.. కామెంట్లు చేసే మూర్ఖులను అసలు పట్టించుకోనన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు టెక్స్టైల్ పార్కు, రైల్వే ప్రాజెక్టులు , కేంద్ర సంస్థలు తీసుకొచ్చానని కిషన్ రెడ్డి తెలిపారు.

# వందేమాతరం ఫౌండేషన్ కృషి అభినందనీయం

(మొదటి తరువాయి)

అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్కార్ పాఠశాలలను సరిగా పట్టించుకోలేదని.. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవు.. ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా తమ బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడి సర్కార్ పాఠశాలల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని అభినందించారు. కార్పొరేట్ పాఠశాలలతో ప్రభుత్వ విద్యార్థులు పోటీపడటం గౌరవాన్ని మరింత పెంచిందని ఉద్ఘాటించారు. విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారేనని గుర్తుచేశారు. తనతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని అన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లల సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. విద్య మీద ప్రభుత్వం



పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టుబడి పెడితే సమాజానికి లాభాన్ని చేకూరుస్తుందన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని చెప్పారు. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని.. ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివి పదోతరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రవీంద్రభారతిలో విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వందేమాతరం ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. స్కూళ్లలో టీచర్లు లేరని విద్యార్థులు రావట్లేదు.. విద్యార్థుల్లేరని బడులు మూసివేస్తున్నారు. ఇది కోడి ముందా, గుడ్డు ముందా అన్నట్లుగా తయారైంది. ప్రభుత్వం టీచర్లను పెట్టకపోతే.. విద్యార్థులు రారు.. విద్యార్థులు రావడం లేదనే నెపంతో సింగిల్ టీచర్ పాఠశాలలన్నింటినీ మూసివేసే పరిస్థితి కొనసాగింది. కొన్ని బడుల్లో విద్యార్థుల కన్నా టీచర్ల సంఖ్యే ఎక్కువగా ఉన్న పరిస్థితి. ఇలాంటి పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే తక్షణమే 11వేల పైచీలుకు పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. సింగిల్ టీచర్ బడుల్ని మూసేయడానికి వీల్లేదని, తండాలు, గూడేల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ బడులను నిర్వహించడం ద్వారా పేదలు, దళితులు, గిరిజనులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం' అన్నారు. వందేమాతరం ఫౌండేషన్‌కు అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయం. ప్రభుత్వ బడుల్లో టాపర్లను నిజానికి ప్రభుత్వమే సన్మానించాలి. మట్టిలో మాణిక్యాలుగా రాణించిన విద్యార్థులు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో అధికశాతం టీచర్ల వేతనాలకే పోతోంది. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించాలి. పిల్లలను చేర్పించకపోతే.. పాఠశాల మూతబడుతుందని తల్లిదండ్రులకు చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు వాటి విలువ బాగా తెలుసు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా వారికే ఇచ్చి నిధులు గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించాం. రూ.2వేల కోట్లు.. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను బాగు చేసేందుకు కేటాయించాం అన్నారు. '

# పీఎం కిసాన్ విడుదలపై తొలి సంతకం

(మొదటి తరువాయి)

మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దీంతో 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందుతుంది. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పేర్కొన్నారు.

# బిజెపిలోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

(మొదటి తరువాయి)

బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని సైతం కొందరు నేతలు వ్యాఖ్యానించారు. పార్టీని కాపాడేందుకు కేసీఆర్ కొత్త వ్యూహానికి తెరలేపారని, అందులో భాగంగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్ తన మేనల్లుడు హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. వరుస ఓటములతో కేసీఆర్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. పార్టీని కాపాడుకునేందుకు కొత్త కుట్రలకు తెరలేపారని, అందులో భాగంగానే హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని వ్యాఖ్యానించారు. నువ్వు కొట్టినట్టు చెయ్యి.. నేను తిట్టినట్టు చేస్తా అనే మీ ఎత్తుగడలు అర్థం కాక ఎమ్మెల్యేలు ఆగం అవుతున్నా రంటూ సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది. అసలే కుమార్తె కవిత ఢిల్లీలో జైల్లో ఉందని, మరోవైపు పార్టీని, ఆస్తుల్ని రక్షించుకునేందుకు, అల్లుడు హరీష్ రావు భుజంపై తుపాకీ పెట్టి కాల్చేందుకు కేసీఆర్ చేసిన కుట్రను రాష్ట్ర ప్రజలు గమనించారని చెప్పారు. బీజేపీలో హరీష్ రావు చేరిక అని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ÷ఖజేపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ంఃఖ ఆ।బజీప మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును వివరణ కోరింది. తనపై దురుద్దేశంతోనే కొందరు ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని.. ఇలాంటి తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# సోనియా కుటుంబంతో హసీనా భేటీ

(మొదటి తరువాయి)

స్వదేశానికి తిరిగి వెళ్లనుండగా.. హస్తినలో సోనియా కుటుంబ సభ్యులతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. హసీనా, సోనియా భేటీలో ఇరు కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శనివారం ఢిల్లీకి చేరుకున్న షేక్ హసీనా ఆదివారం జరిగిన ప్రధాని మోదీ, ఆయన మంత్రివర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే హసీనా, గాంధీ కుటుంబానికి మధ్య ఏళ్లుగా అనుబంధం ఉంది. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ వ్యవస్థాపక నేత షేక్ ముజిబుర్ రెహమాన్, అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను విముక్తి చేశారు. ఆ దేశ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వడంతో అప్పటి నుంచి ఇందిరా కుటుంబంతో వారికి సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

## కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

పూర్తిచేసిన 71 మంది కేంద్రమంత్రుల్లో 30 మందికి క్యాబినెట్ హోదా దక్కింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కేబినెట్ బెర్త్ దక్కించుకున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు భూపతిరాజు శ్రీనివాసవర్మకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్టాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, రావాల్సిన నిధులపై శక్తివంచన లేకుండా కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరారు. మోదీ 3.0 క్యాబినెట్ లో తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలు.. ఏపీ నుంచి ఒక బీజేపీ ఎంపీ, పొత్తులో భాగంగా ఇద్దరు టీడీపీ ఎంపీలకు అవకాశం లభించింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యులపై జరుగుతున్న

## దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల సమావేశం సోమవారం రోజు నిర్వహించారు . ఈ సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలల్లో 24 గంటలు ప్రజల ఆరోగ్యమే బాధ్యతగా పెట్టుకొని నిత్యం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ , స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరిట తనిఖీలు , దాడులు చేయడాన్ని మండల సమావేశం సాక్షిగా ఖండిస్తున్నామని అన్నారు . ఇప్పటికే పలు చోట్ల తనిఖీల పేరిట క్లినిక్ లను సీజ్ చేయడం , కేసులు పెట్టడం జరిగింది అని అన్నారు . పెట్టిన కేసులను కొట్టివేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు . రాష్ట్రంలో జరుగుతున్న ఈ దాడులతో భయభ్రాంతులకు గురౌతున్న గ్రామీణ వైద్యుల కుటుంబాలకు ఏమి జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు . ఈ దాడుల వెనుక ఎవరి కుట్ర వుందో పసిగట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు .




దాడులు , తనిఖీల పేరిట క్లినిక్ లను సీజ్ చేసుకుంటూ పోతుంటే సీజనల్ వ్యాధులతో పేద ప్రజలకు గ్రామాలల్లో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . దయచేసి ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు ఇచ్చి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా ఉంటే మేము కూడా ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలల్లో భాగస్వాములమై మా వంతు కృషి చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు అంజిరెడ్డి , శ్రీనివాస్ , మచ్చగిరి , నాగరాజు , శ్రీనివాస్ , నరేందర్ , దేవదాస్ , నర్సింహ , శ్యామ్ , బాల గంగాధర్ , మధు , నరహరి , స్వామి తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**-అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటిన అధికారులు...**



**తరంగాలు ప్రతినిధి/అడవిదేవులపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 5 వ తేదీ నుండి 12 వరకు విలేజ్ వీక్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. సోమవారం అడవిదేవులపల్లి మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణలో భారీగా మొక్కలు నాటారు.ఎంపీడీవో పి.కరుణాకర్ రావు,ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్,ఏపీఓ లావుడి సూరా నాయక్,అడవిదేవులపల్లి పంచాయతీ కార్యదర్శి పి.దుర్గయ్య,సిబ్బంది వెంకట్ రెడ్డి, అమీర్ అలీ,శంకర్, ఉమామహేష్, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు అందరు కలిసి మొక్కలు నాటారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించిన ఎరుకల వెంకటేష్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను సోమవారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదారాబాద్ లోని క్యూ న్యూస్ కార్యాలయంకు వెళ్ళి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశ్,ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి మల్లేశ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధానబోయిన మల్లేషం, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ జిట్ట కిషన్ యాదవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, బూత్ అధ్యక్షుడు గాజె మల్లేశం,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కోడారి పర మేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# పోచమ్మ, మైసమ్మ తల్లుల ఆలయ నిర్మాణం ప్రథమ వార్షికోత్సవం



**తరంగాలు /సంగెం**

సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో పోచమ్మ మైసమ్మ తల్లుల ఆలయాల నిర్మాణం చేపట్టి సంవత్సరం అవడంతో ప్రథమ వార్షికోత్సవము కన్నుల పండుగలాగ జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆలయ నిర్మాణ ధాత సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి విచ్చేసి అమ్మవార్లకు అభిషేకం అర్చనలు చేయడం జరిగింది గ్రామం లోని మహిళలు, యువకులు అన్ని కుల పెద్దమనుషులు అధిక సంఖ్యలోపాల్గొని గ్రామం సుభిక్షం గా ఉండాలని పాడిపంటలు వర్షాలు సమృద్ధి గా పడాలని గ్రామంలో అందరికి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని తండోప తండాలుగా వచ్చి అమ్మవార్లకు పసుపు కుంకుమ కలిపినా నీళ్లతో అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమం లో గ్రామస్థులు అన్ని కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు

# అడల్ట్ బి సి జి వ్యాక్సిన్ టీక పై అవగాహన





**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి**

**మహబూబాబాద్ /తరంగాలు**

సోమవారం పట్టణంలోని పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్ లో జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, పల్లె దావకాన డాక్టర్లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, సూపర్వైజర్ స్టాఫ్ కి, మరియు ఆశా నోడల్ పర్సన్ కి, వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి పేర్కొన్నారు. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీసీజి,వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాధికి నిరోధక టీకాగా చిన్న పిల్లలకి ఇచ్చేదని, పెద్ద వాళ్లకు అడల్ట్ డోస్ ఇస్తారని, ఎలాంటి అపోహలు పడవద్దని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ వాక్సినేషన్ కేంద్ర లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్ఓ కాన్సల్టెంట్, %చీజూ% కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వడ్డే బోయిన శ్రీనివాస్, డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, డీడియం సౌమిత్,నీలిమ శ్వేత, అశోక్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చిన్నారి ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..





**-నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా అనునిత్యం వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే...**
**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ప్రజానీకం...**

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి**

వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఏనుమాముల(పాత )లోని దార సత్యమూర్తి కళ్యాణి కుమార్తె దారా అంకిత గత కొంతకాలంగా ఆటో ఇమ్యుని ఎన్సిఫిలైట్స్ అనే వ్యాధితో బాధపడుతుండగా చికిత్సకు సుమారు 9 లక్షల పైగా ఖర్చు పెట్టడం జరిగింది ఈ విషయం ఏనుమాముల గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం అభిలాష్ కి తెలియగానే 14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ తో చర్చించి వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజుకి తెలియపరచడం జరిగింది. ఈ విషయంపై గొప్ప మనసుతో వెంటనే స్పందించి చిన్నారి దారా అంకిత చికిత్సకు సహకరించి రెండు లక్షల రూపాయల వ్యాక్సిన్లను వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశానుసారం సౌరం అభిలాష్ నాందేడ్ వెళ్లి వ్యాక్సిన్ చిన్నారి దారా అంకిత కుటుంబానికి అందించి అండగా నిలవడం జరిగింది. ఎమ్మెల్యే పాపప్రాణాలను కాపాడినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**తరంగాలు-గూడూరు**

గూడూరు మండలం దామరవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు గూడూర్ మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ యాకూబ్ పాషా దారం జానీ కందికట్ల ఉపేందర్ బంగారు సుధాకర్ పబ్బోజు రాజు సనుప రమేష్ తదితరులు పాల్గొన్నారు



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు...





**-స్టేషన్ ఘనపూర్ ఏరియా అస్పత్రి ఆకస్మిక తనిఖీ.....**
**-విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**
**- విధులకు హాజరు కానీ వైద్యుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తరంగాలు ప్రతినిధి /స్టేషన్ ఘనపూర్**

నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కంద్రంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిని, పీహెచ్ సీ అస్పత్రిని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్యే తనిఖీ చేసిన సమయంలో అస్పత్రిలో 8మంది వైద్యులకు 5గురు వైద్యులు విధులలో లేకపోవడంతో వెంటనే డ్యూటీ రిజిస్టర్ పరిశీలించిన ఎమ్మెల్యే వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లీవ్ పెట్టకుండా ఎందుకు విధులకు హాజరు కాలేదని వైద్యులను ప్రశ్నించారు.వెంటనే జనగామ జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి విధులకు హాజరు కానీ వైద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ అస్పత్రిలో ఇప్పటికే డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని తెలిపారు.అలాగే



ప్రసూతి మహిళకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాల్సి ఉందని, 100పడకల అస్పత్రిగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.త్వరలోనే అస్పత్రిలో మౌలిక వసతుల కల్పించడంతో పాటు అస్పత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి వృద్ధాశ్రమానికి బియ్యం పంపిణీ

**-గునిగంటి భరత్ పుట్టినరోజు సందర్భంగా 25కిలోల బియ్యం అందజేత...**
**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 108 లో భాగంగా 25కేజీల రైస్ పంపిణీ కార్యక్రమం.**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా,ఆత్మకూరు మండలం, దుర్గంపేట గ్రామానికి చెందిన గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల కుమారుడు గునిగంటి భరత్ పుట్టినరోజు సందర్భంగా గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న



వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ - 108 లో భాగంగా 25 కిలోల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గునిగంటి వీరస్వామి - జ్యోతి,గునిగంటి భరత్,పగడాల. సుమన్,ముదురుకోలా రాజశేఖర్ , గొల్లపెల్లి వేణు,ఒడిదేలా మధుకర్ , కక్కెర్ల రాజు,మద్ది మహేష్ , సిలివేరు నరేష్,సాలంద్ర పున్నంచారీ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా దారుల పై చర్యలు తీసుకోవాలి

**-ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు**
**-కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి**
**-విలేకరుల సమావేశం లో వి.వెంకటాయ పాలెం బాధితులు**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయ పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 99 లో ఉన్న య1.15 కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 99 లో య 1. 15 కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్సూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్య తో పాటు, మరో పది మంది



దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని, దీనికి సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డులలో అనగా పహాణిలో 'సర్కార్ ఆబాదీ' అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్ లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు అని చూపిస్తున్నాయని, అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజ, కుతుంబాక రవీందర్, (లేటు) కుతుంబాక శ్రీహరి, (లేటు) కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి, ఇళ్ళు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్ళు నిర్మించ కూడదని వివి పాలెం గ్రామ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చారని, పై విషయములన్నీ గ్రామ కార్యదర్శికి, ఎం.పీ.వో కి, తహసీల్దార్ కి, ఆర్డిఓ కి, డి.పి.ఓ కి, కలెక్టర్ కి ఫిర్యాదు చేసేమని అయినా కానీ ఎవరు అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు మాకు న్యాయం చేయాలని ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించారు.ఈ కార్యక్రమం లో తగరం వెంకన్న, కాంపాటి పవన్, తగరం శ్రీకాంత్, తగరం సతీష్, తగరం నాగమ్మ, కాంపాటి వెంకటమ్మ, కాంపాటి ఉమ, తగరం భూలక్ష్మి, తగరం ఆదాం, తగరం ఉప్పమ్మ, తగరం ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా చేనేపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**తరంగాలు-చిలమత్తూర్**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డి ఎ పి సి యువారి ఆదేశాల మేరకు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు చేనేపల్లి గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా చెనేపల్లి యూత్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. డోనార్స్



వారి సహాయంతో 20 యూనిట్ల రక్తం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్ యాదవ్, పెనుకొండ సిహెచ్ సి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఎల్ టి ఎస్ నంద కుమార్.సాహీర భాను టిడిపి నాయకులు నందీశప్ప అశ్వత్థ మల్లికార్జున చేనేపల్లి జయప్ప నాగరాజు హరి శ్రీనివాసులు చౌడప్పతదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సంబరాలు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప లక్ష్యసాధనగా ముందుకు సాగుతూ సుపరిపాలన, అభివృద్ధి, పేదల సంక్షేమం కేంద్ర బిందువులుగా పాలన చేసి, ప్రజల మన్ననలు పొంది, వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీకి హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ బాణా సంచా కాల్చి సంబురాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు మేడి సాగర్,బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్,మండల కార్యదర్శి బూడిద నర్సింహా, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్,ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు, బీజేవైఎం మండల అధికార ప్రతినిధి సూర్య,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,వెంకట్ రెడ్డి, రాగటి మచ్చగిరి,మహేష్,అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రైతు ఖాతాలో జమ చేయాలి




**తరంగాలు /నడికూడ:**

వానకాలం పంటలకు సంబంధించిన రైతు భరోసా పథకాన్ని జూన్ నెలలో రైతు ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జిల్లా రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. మృగ శిల కార్తీ రావడం వల్ల రైతులకు పంటలకు సంబంధించిన విత్తనాలు గాని ఎరువులు గాని తెచ్చుకోవడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా పథకాన్ని రైతులకు ముందుగానే విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రైతుల పక్షాన కోరారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి..

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**



**మహబూబాబాద్ /తరంగాలు**

ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ( 113 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన దబ్బటి శేఖర్



**హైదరాబాద్ -తరంగాలు**

వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేయాలని, అండగా

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**-పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా**
**-ఖమ్మం జిల్లాలో ఉన్న అనుమతులు లేని ఇంటర్నేషనల్ స్కూల్స్ రద్దు చేయాలి**
**-అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాదు కు వినతి**
**-పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిపై చర్యలు. తీసుకోవాలి. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ఇంటర్నేషనల్ పాఠశాలలను రద్దు చేయాలని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి మస్తాన్ తన బృందంతో అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని. అద్దె భవనలతో నడుపుతున్న హాస్టల్స్ , గురుకులలకు సొంత భవనాలు ఏర్పరచాలి. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్స్ అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిని రద్దు అద్దె నడుపుతున్న హాస్టల్ మరియు గురుకులాల్లో సొంత భవనాలను ఏర్పాటు చేయాలని చేయాలని. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని నూతన విద్య సంవత్సరానికి ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని వారు అన్నారు. కానీ ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక హాస్టల్స్ మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా నిమ్మికి నీరు ఎత్తిన లాగా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో కనబడుతోంది నూతన విద్యా సంవత్సరం ఈనెల 12వ తారీకు నుంచి ప్రారంభం కాబోతోంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి ఇంటర్నేషనల్ స్కూల్ లను రద్దు చేయకుండా ఉంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా ఉంటే ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను బలపేతం చేయాలని ప్రభుత్వాన్ని చేస్తున్నాము లేని పక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మణికంఠ రామకృష్ణ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి బాలుడు దుర్మరణం






**దంతాలపల్లి /తరంగాలు న్యూస్**
ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి చెందిన సంఘటన దంతాలపల్లి మండలంలోని దొనకొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దొనకొండ గ్రామానికి చెందిన నారాయణ, ఉప్పలయ్య మంగమ్మల దంపతుల చిన్న కుమారుడు సతీష్ ( 16) అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్ నడుపుతుండగా ప్రమాదవశాత్తు జారీ ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. సతీష్ ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణుడయ్యాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మిర్యాలగూడ లో యాక్సిడెంట్ జోన్స్ పరిశీలిస్తున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ఉద్దేశించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ మరియు డిఎస్పీ పోలీస్ ఉన్నత అధికారులతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న పలు యాక్సిడెంట్స్ జోన్స్ వేములపల్లి జంక్షన్ , శెట్టిపాలెం జంక్షన్ , అన్నపురెడ్డి గూడెం జంక్షన్ , ఏడుకోట్ల తండా జంక్షన్ , రామచంద్ర గూడెం వైజంక్షన్ , నందిపాడు బైపాస్ జంక్షన్, చిల్లాపురం జంక్షన్, చింత పెల్లి బైపాస్ జంక్షన్ , ఈదులగూడ బైపాస్ జంక్షన్ , గూడూరు జంక్షన్లి, ఇలా అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న జోన్స్ ని అధికారులతో కలిసి గుర్తించి ఎన్ హెచ్ఎఐఅధికారులతోలి కలిసి సందర్శించి ప్రమాదాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని సూచించడం జరిగింది...

## జగిత్యాల బిజెపి సీనియర్ నాయకుల సంబరాలు



**తరంగాలు -జగిత్యాల టౌన్,**
భారతీయ జనతా పార్టీ కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా పట్టణ బీజేపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ 3 వ సారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి,బండి సంజయ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ %బాజా% రాజు , మంచిర్యాల జిల్లా ఇంఛార్జి మ్యాన మహేష్, మాజీ కౌన్సిలర్ సిపెల్లి రవీందర్, లింగాంపెట శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, చీటీ శేఖర్ రావు, టకుర్ కిషోర్ సింగ్, నరేందుల శ్రీనివాస్,బషెట్టి ప్రభాకర్, బడే శంకర్, నల్ల నారాయణ రెడ్డి,కస్తూరి లక్ష్మ రెడ్డి, బలేటి శ్రీనివాస్, కస్తూరి రాజు, బాషెట్టి దుబ్బరజం, ఎడమల వెంకట్ రెడ్డి, మహేష్ సంపత్ రావు, పొలస సత్తి, , గంద్ర ప్రవీణ్ రావు,కొత్తాకొండ బాలన్న, బద్దం జగదీశ్వర్ రెడ్డి, గాధసు భుమన్న, వీరబతిని గంగాధర్, సిరిపురం గంగారాం, కొండబత్తిని గంగాధర్, వీరన్న, కట్ట విజయ్, శ్రీరామ్ , బిట్టు, శేఖర్, గడ్డల సుఘునకర్, రము చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ 2024 ను రీ-ఎగ్జామ్ నిర్వహించాలి

**-నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టి ఎ) ను రద్దు చేయాలి**
**-జరిగినటువంటి అవక తవకలను న్యాయ విచారణ జరిపించాలి**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ఎన్ టీ ఏ నిర్వహించిన నీటి పరీక్షలో జరిగిన అవకతవకల పైన విచారణ జరిపించాలని ఖమ్మం నగర కేంద్రంలోని నూతన మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ జూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఎ) ప్రకటించింది. ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.ప్రధానంగా ఎన్.టి.ఎ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత పరీక్షలలో ఎన్.టి.ఎ.చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారవృతం అవుతున్నాయి. ఎంబిబిఎస్-బిడిఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయి, అయితే ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుండి 1 మార్కు తీసివేయబడుతుంది, అయితే సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవు. అలాంటప్పుడు, 719 మరియు 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయి. ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం ఎన్ టి ఏ క్యాజువల్గా ఒక ప్రకటనలో తెలిపింది. కానీ ఈ ఏడాది పరీక్షకు ముందు ఎన్ టి ఏ ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదు. ఒకే పరీక్ష కేంద్రానికి సంబంధించినటువంటి ఎనిమిది మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు రావడం, అలాగే గుజరాత్ రాష్ట్రంలో ఒక ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీకి సంబంధించినటువంటి యాజమాన్యం ముందస్తుగానే విద్యార్థుల నుండి పది లక్షల నుండి 20 లక్షలు తీసుకొని పేపర్ లీడ్ చేసినట్లు పాట్నాలో కూడా విద్యార్థుల నుండి 20 నుండి 30 లక్షలు తీసుకొని పేపర్ చేసినట్లు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వేరే రాష్ట్రాలకు పెట్టినటువంటి పేపర్ కాకుండా మరొక పేపర్ వచ్చినట్లు ఎన్నో అనుమానాలు దేశవ్యాప్తంగా వస్తా ఉన్నాయి వీటన్నిటి పైన న్యాయవిచారణ జరిపించాల అంతేకాకుండా, ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయి, యాదృచ్ఛికంగా 720 కి 720 వచ్చాయి. అంటే ఈ ఫలితాలును బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవలసి వస్తుంది, ఇది సిలబస్లో గణనీయమైన తగ్గింపు వంటి ఎన్ టీ ఏ విధానాల కారణంగా. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-యూజీకి సంబంధించి కూడా ముందుకు వస్తోంది.ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తోంది. ఎన్ టి ఎ ని రద్దు చేయాలని, ఇప్పటి వరకు దాని స్కామ్లన్నింటినీ విచారించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎన్ టి ఎ ద్వారా విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఏస్ ఎఫ్ ఐ దేశవ్యాప్తంగా విద్యార్థి సమాజానికి పిలుపునిస్తుందని. సమగ్రమైన విచారణ జరిపించి ,రీ - ఎగ్జామ్ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు నాయకులు కీర్తన, నవ్య, అనుష ,శివాని, భావన, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ (టి.ప్రవీణ్ ) జిల్లా కార్యదర్శి. 8465813109

# నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలి

**-నీట్ పరీక్ష అవకతవకలపై సుప్రీం కోర్ట్ రిటైర్డ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి**
**-ఎలాంటి ఒత్తిళ్లకు లోను గా కాకుండా నిస్పాక్షపాతంగా విచారణ జరిపించాలి**
**-ఎస్.ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**




**మహబూబాబాద్ /తరంగాలు**
నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై న్యాయ విచారణ జరిపించాలని జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాములోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 67 మందికి 720 మార్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి రావడం అలాగే అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుండి ఉండం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా తీవ్రమైన అనుమానాలకు దారితీసిందని అన్నారు.. గత సంవత్సరం ఇద్దరికీ అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు వచ్చాయని కాని ఈ సంవత్సరం ఇంత మందికి ఎలా వస్తామని ప్రశ్నించారు... న్యాయబద్ధమైన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో నిస్పాక్షికంగా విచారణ ఉండాలని, ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతాతో వారిని కఠినంగా శిక్షించాలని, వెంటనే నీట్ 2024 పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అలాగే సక్రమంగా ఏ పరీక్షను కూడా నిర్వహించలేనటువంటి ఎన్టిఏ(%చీూ%)ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మహ-బాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అన్నారు. అంతే కాకుండా ఒకే సెంటర్ నుండి వరుసగా రూల్ నెంబర్లు ఉన్న విద్యార్థులకు ఒకే మార్కులు వచ్చాయని పిర్యాదులు ఉన్నాయని అన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ విదానాన్ని మార్చడం వలన అంతులేని అవినీతి జరిగింది అన్న వాదన నీట్- యూజిసి సంబందించింది కూడా ముందు కు వస్తుంది అన్నారు..ఈ ఘటనపై పారదర్శకంగా జరిపించాలని అన్నారు. తక్షణమే నీట్ ఎక్జామ్ లో అవకతవకలకు కారణమైన ను తప్పించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,బానోత్ సింహాద్రి ,నాయకులు గుండ్ల రాకేష్,మహేష్,మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా.**
**- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు కొన్ని :**

వీరముష్టి శ్రీను తండ్రి నరసింహాయ్య సీతంపేట గ్రామం పినపాక మండలం తాను వికలాంగుడునని ఇంటి వద్ద ఎటువంటి పని చేయలేకపోతున్నాను అని ఆర్థికంగా వెనుకబడి ఉన్నానని తాను ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందినానని, దయతో తమ కార్యాలయంలో గాని ఇతర సంస్థల నందు ఉద్యోగం ఇప్పించగలరని కోరిన దరఖాస్తును జిల్లా ఉపాధి కల్పనా అధికారికి పంపనైనది తోట శ్రీనివాసరావు తండ్రి చిన సత్యనారాయణ చింతిర్యాల గ్రామం అశ్వాపురం మండలం తనకు వారసత్వంలో వచ్చిన భూమి సర్వే నంబర్ 138-0-16,619-0-33 తరిభూమిని తన పెదనాన్న కుమారుడు తోట రామచంద్రరావు తండ్రి పెద్ద సత్యనారాయణ అనువారు ఎటువంటి ఆధారాలు లేకుండా పట్టాదారు పాసు పుస్తకమును స్థానిక మండల కార్యాలయం నుండి అక్రమంగా ఇట్టి భూమికి పాస్ పుస్తకం పొంది ఉన్నాడు. ఇట్టి భూమి పై మేమే సాగులో కొనసాగుతున్నాము. కావున తన వద్ద ఉన్న పూర్తి ఆధారాలు పరిశీలించి అట్టి పాస్ పుస్తకం రద్దుచేసి తన పేరు ఎక్కించగలరని కోరిన దరఖాస్తును తాసిల్దార్ అశ్వాపురం కు పంపనైనది షేక్ అల్తాఫ్ తండ్రి ఫత మహమ్మద్ పాత కొత్తగూడెం నివాసి నిరుపేదనైన తాను ఇల్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 2 ప్లాట్ నెంబర్ 849 ద్వారా స్థలము కేటాయించి ఇంటి నిర్మాణము నిర్మాణమునకు అనుమతి ఇవ్వగా తాను స్లాబ్ లెవెల్ వరకు ఇంటి నిర్మాణం చేసి ఉన్నానని,తన భార్య కుమారులు మరణించడం వల్ల కరోనా సమయంలో అనారోగ్య కారణమున తన కుమార్తె వద్ద వరంగల్ వెళ్లి ఉన్నందున, తాను లేని సమయంలో గోపి యాదవ్ అనే వ్యక్తి తన ఇంట్లో ఉంటున్నట్లు తెలిసి సదరు వ్యక్తిని నా ఇంట్లో ఎందు కుంటున్నావ ని అడిగితే తాను ఇంటిని గౌడ రమేష్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు చెప్తున్నాడు. సదరు గౌడ రమేష్ అనే వ్యక్తిని పిలిచి అడగగా మీకు ఏమైనా ఉంటే తాసిల్దార్ గారిని సంప్రదించుకోండి అని అంటున్నాడు కావున దయగల తమరు పై విషయం పరిశీలించి ప్రభుత్వం నుండి నాకు కేటాయించబడిన ఇంటిని ఆక్రమించుకున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకొని సదరు వ్యక్తిని ఇల్లు ఖాళీ చేయించి తనకు స్వాధీనపరచగలరని కోరిన దరఖాస్తును తాసిల్దార్ కొత్తగూడెం కు పంప నైనది. వజ్రాల వీరారెడ్డి తండ్రి వజ్రాల కోటిరెడ్డి చంద్రుగొండ గ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వ్యవసాయ భూమి దారి విషయంలో గౌరవ హైకోర్టు ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ వారు ఇరు పార్టీల వారికి స్టేటస్ క్యూ మెయిన్టైన్ చేయమని ఉత్తర్వులు జారీ చేసినారు. కానీ అవతల పార్టీ వాళ్లు ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఆ డొంక రోడ్డు దౌర్జన్యంగా దున్నేస్తున్నారు ఇట్టి సమస్యపై స్థానిక తాసిల్దారు, మరియు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారిని సంప్రదించగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున తమరు నాయందు దయవుంచి కోర్టు వారి ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరిన దరఖాస్తును తాసిల్దార్ చంద్రుగొండకు పంపనైనది కే సులోచన గాంధీనగర్ పాల్వంచ నివాసి వారి ఇండ్ల పై నుండి 33 కే వి ఎలక్ట్రికల్ లైన్ వెళ్తున్నదని, దాని తొలగించాలని అట్టి లైనును మెయిన్ రోడ్డుకు మార్చాలని పైన తెలిపిన 33 కెవి లైన్ పాల్వంచ మున్సిపాలిటీ వారు సుమారు తొమ్మిది వార్డులలో తొలగించినారు. కానీ మా3వ వార్డులో గల లైన్ మాత్రం మరిచినారు. దానివల్ల ఎన్నో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి, కావున తమయందు దయతో 33 కెవి లైను తొలగించి వారిని కాపాడవలసిందిగా కోరిన దరఖాస్తును ఎస్సీ టీఎస్ ఎన్పీడీసీఎల్ వారికి పంపనైనది బానోత్ సునీత భర్త వెంకటేశ్వర్లు, బొంబాయి తండా ఇల్లందు మండలం తనకు పోడు పట్టా భూమి1-80 ఉన్నదని అట్టి పోడు పట్టా భూమిని ఫారెస్ట్ వారు తీసుకుని తనకు ఇవ్వడం లేదని దయతో తన భూమి తన ఇప్పించవలసిందిగా దరఖాస్తును జిల్లా అటవీ శాఖ అధికారికి పంపనైన వాసం రామదాసు తండ్రి బజారు తో గూడెం గ్రామం మణుగూరు మండలం వాసి తన వారసత్వ భూమి ఊకే వీరయ్య తండ్రి ఎర్రయ్య అక్రమంగా కజ్జా చేసినారు. అట్టి పొలమును పట్టా చేయించుకున్నారు. అట్టి భూమికి సంబంధించిన పాణి నకలు వారి నాన్నగారైన వాసం బజారు పేరు మీద ఉంది. కావున ఈ పాణి నకలు ఆధారంగా వారి నకిలీ పట్టాలను రద్దుచేసి తన తండ్రి ద్వారా తనకు చెందవలసిన వారసత్వ భూమిని ఇప్పించవలసిందిగా కోరిన దరఖాస్తును ఆర్ డి ఓ భద్రాచలం కు పంపనయినది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల పట్ల, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైదరాబాద్ నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన,కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల ధాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు




చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్. వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో 100 పడకల ఆసుపత్రికి రంగం సిద్ధం

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ సంస్థలకు, అభివృద్ధి కార్యక్రమాలకు స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది తద్వారా వైరా




నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, పారామెడికల్, డిగ్రీ కాలేజ్, ఇంటర్నేషనల్ స్కూల్స్, నిర్మాణం కొరకు భూసేకరణ చేస్తున్నాం ద్వారా వైరా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయి కాబట్టి త్వరితగతనం వీటి పనులను ప్రారంభిస్తామని పూర్తిగా నిర్మాణం అయిపోయాక ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పాటేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, సూర్యదేవర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**-జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి**





మహబూబాబాద్/తరంగాలు

సోమవారం మహబూబాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ హాస్పిటల్, రమేష్ చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్ తదితర హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.ప్రతి హాస్పిటల్ నందు ఆక్ట్ ప్రకారం ఓ పి, సర్జరీలు వైద్యపరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించడం జరిగింది. అలాగే యాక్ట్ ప్రకారం ప్రతి హాస్పిటల్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపిస్తున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. అలాగే హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను విద్యాపరమైన అర్హతలు మొదలైనవి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఆదేశించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి తో పాటు కావేటి మంగమ్మ డి పి హెచ్ ఎన్ ఓ, మహేందర్ రెడ్డి,ఆరోగ్య విద్యా బోధకులు పాల్గొన్నారు

## టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...




తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

టెస్కాబ్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మార్నేని రవీందర్ రావు ను హైదారాబాద్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మార్నేని కి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధుగౌడ్,సంపత్ గౌడ్,డబ్బా శ్రీనివాస్,అడెపు దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## టేస్కాబ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన...

**- పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,చీటూరి రాజు...**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

తెలంగాణ స్టేట్ కోపరేట్ ఎఫెక్ట్ బ్యాంక్ చైర్మన్ గా మార్నేని రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ కార్యాలయంలో వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్,కాంగ్రెస్ నాయకులు చీటూరి రాజు మార్నేని రవీందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు...



తరంగాలు/హైదారాబాద్

తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ ఆపరేటివ్ అపెక్స్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మార్నేని రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం కు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి సుధాకర్ గౌడ్,బొల్లపెల్లి మధు గౌడ్,మునిగాల సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నేని రవీందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన...



**-వర్ధన్నపేట మాజీ మార్కెట్ చైర్మన్ కమ్మగొని స్వామి రాయుడు...**

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టీజీసీఏబి) చైర్మన్ గా మార్నేని రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ కార్యాలయంలో వర్ధన్నపేట మాజీ మార్కెట్ చైర్మన్ కమ్మగొని స్వామి రాయుడు ఆధ్వర్యంలో మార్నేని రవీందర్ రావు ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మార్నేని రవీందర్ రావు కు శాలువా కప్పి సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ సిద్ధం లక్ష్మీనారాయణ, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ కందగట్ల సంజీవ, నాంపెల్లి మల్లేశం,పాల్నంది రాజు,



తదితరులు పాల్గొన్నారు.

## జాటోతు శ్రీనివాస్ నాయక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ తండ్రి జాటోతు అమ్రు నాయక్ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అమ్రు నాయక్ భౌతిక దేహాని పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయుకులు పోశాల వెంకన్న గౌడ్,పర్వతగిరి మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి



తరంగాలు -హైదరాబాద్

2024 ఎగ్జామ్ ను వెంటనే రద్దుచేసి 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి ఒకే సెంటర్ లో 6 ఫస్ట్ ర్యాంకులు సాధించడం మరియు అదే సెంటర్లో 2 సెకండ్ ర్యాంకులు రావడం మరియు అసలు మార్కులకు సంబంధం లేని విధంగా రిజల్ట్ లో ర్యాంకులను ఇవ్వడం అనేది నీట్ ఎగ్జాం కి ముందే పేపర్ లీక్ జరిగిందా ?? లేదా రిజల్ట్స్ లో అవకతవకలకి పాల్పడి స్కామ్ కి తెరలేపారా ?? ఈ దేశ విద్యార్థుల భవిష్యత్తుని ఎందుకు అంధకారంలోకి నెట్టే ప్రయత్నం %చీూ% చేస్తుంది వెంటనే ఈ ఎగ్జామ్ ని రద్దు చేయాలని కోరుతూ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా%ళ% ఎస్ ఎఫ్ ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి జి రమేష్ కుమార్ కోరడం జరిగింది.

## నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీమ్ కోర్ట్ సిట్టింగ్ జడ్జి తో సమగ్ర విచారణ జరిపించాలి

**-టీ ఎస్ ఎస్ ఏ.**
**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహేశ్ సత్యం డిమాండ్ .**
**-విద్యార్థుల జీవితలతో ఆడుకుంటున్న ప్రభుత్వలు విద్యార్థుల కు నాయ్యం చెయ్యాలి.**
**-నీట్ లీకేజ్ బాధితుల ను కఠినంగా శిక్షించాలి టీ ఎస్ ఎస్ ఏ.**
**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఫౌండర్ వర్కింగ్ ప్రెసిడెంట్, మహేశ్, దమళ్ళ సత్యం.**

తరంగాలు //హైదరాబాద్ టౌన్ //

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలకు కారణం అవుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తో సమగ్ర విచారణ జరిపించాలని టాస్క్ పోర్స్ కమిటీ ని ఏర్పాటు చేయాలనీ, టీ ఎస్ ఎస్ ఏ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం ప్రభుత్వాన్ని కోరారు.



ఈ నీట్లీకేజీ పై, సత్యం మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.సుమారు దేశవ్యాప్తంగా 23 నుండి 25 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థని తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం దాదాపు 50,నుండి 60,మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులక న్యాయం చేయాలని ఇందులో పేద విద్యార్థులు బాగా నష్ట పోయినారు అన్నారు అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ అనేక రాష్ట్ర ల ముఖ్యమంత్రులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, అనేక మార్లు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా లక్షలది మంది ప్రతిభగల విద్యార్థులు, దళిత గిరిజన వెనకబడిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని టీఎస్ఎస్ఏ వారు కోరినారు లీకేజ్ బాధితులు ఎంతటి బడా బాబూలైన కఠినంగా శిక్షించాలి అని, టీ ఎస్ ఎస్ ఏ రాష్ట్రనాయకత్వం ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తుంది.

## పత్తి విత్తనాలకు ఎటువంటి కొరత లేదు

**-వ్యవసాయ అధికారి గోపాల్**



తరంగాలు-వికారాబాద్

మన జిల్లాలో ఈ వానాకాలంలో ప్రత్తి 2,63,500 ఎకరాలలో సాగు అవుతుందని అంచనా వేయడమైనది. 2,63,500 ఎకరాల ప్రత్తి సాగుబడికి 5,45,000 ప్రత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరమగును. 4,23,316 ప్యాకెట్లు జిల్లాలో నిల్వ ఉండగా 1,43,764 ప్యాకెట్లు విక్రయం జరిగింది. ప్రత్తి విత్తనాలకు ఎటువంటి కొరత లేదని, విత్తన డీలర్ల వద్ద ప్రస్తుతం సరిపడా స్టాక్ వుందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డీలర్లు తమ లైసెన్సు వివరాలను, విత్తన వివరాలను షాప్ ముందు బోర్డుపై ప్రదర్శించాలని, విత్తనాల నిల్వలు ఏఏ కంపెనీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయో వాటి ధరల పట్టికను ప్రతి రోజు బోర్డు పై ప్రదర్శించాలి. కొన్ని రకాల విత్తనాలు అధిక దిగుబాదులు ఇస్తాయి అని రైతులు అపోహ పడుతున్నారు కానీ అందులో ఏ మాత్రం వాస్తవం లేదు ఎందుకంటే ప్రత్తిలో హైబ్రిడ్ విత్తన రకాలన్నీ ఒకే తరహా దిగుబడులు ఇస్తాయి కావున కొనుగోళ్ల కోసం పోటీ పడాల్సిన అవసరం లేదు. బిజీ %××% రకం ఏ కంపనీదైనను తగిన సమయంలో సరియైన యాజమాన్య పద్ధతిలో విత్తుకోవటం, కలుపు నివారించుకోవటం, చీడపిడలు ఆశించకుండా తగిన మందులను పిచికారి చేయటం వంటివి పాటిస్తేనే అధిక దిగుబడి వస్తున్నదని తెలిపారు. రైతులు అపోహ చెందకుండా బి జి %××% రకం ఏ కంపని దైనను సాగు చేసుకోవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలను శుభ్రపరిచి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**-జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

జగిత్యాల ప్రతినిధి,

పాఠశాలలు పునః ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల తరగతి గదులు శుభ్ర పరచడం, మౌలిక సదుపాయాలు కల్పించడం జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించడం, పాఠ్య , నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరగాలని అన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో కూడా అన్ని శుభ్రం చేయించాలని, గత సంవత్సరం పాఠశాలలు ముగింపు సమయంలో మిగిలి పోయిన బియ్యం, తదితర సామాగ్రి ఈ సంవత్సరం వాడకుండా కొత్తగా ఇండెంటు సమర్పించి సరుకులు తాసుకోవాలనీ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, తదితర విద్యా సంస్థల జిల్లా అధికారులకు సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థలు, వసతి గృహాలు లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ముందస్తు సరుకులు తీసుకునే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ విద్యా




సంవత్సరం లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయా మండలాల వారీగా, పాఠశాలల వారీగా పాఠశాలలు ప్రారంభ నాటికి పంపించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో పర్యటించి పాఠశాలల పునః ప్రారంభం సమయంలో పాఠశాలలను తనిఖీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలను పరిశీలించాలని సూచించారు. మిషన్ భగీరథ సర్వే పనులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

**దశలవారిగా ప్లాస్టిక్ ను నిషేదించాలి..**

జిల్లాలో దశల వారీగా ప్లాస్టిక్ నిషేధం చేయాలని, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు లో సింగిల్ ప్లాస్టిక్ నిర్మూలించాలని, గ్రామాలు, పట్టణాల్లోనీ స్వయం సహాయక బృందాలకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ కు బదులు స్టీల్ వాటర్ బాటిల్స్ వాడాలని, ప్రతీ శాఖ కార్యాలయంలో ఇకముందు ప్లాస్టిక్ వాడకుండా పర్యవేక్షించాలని తెలిపారు.

**అవసరమైన మేరకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు**

వానాకాలం సీజన్ సమయంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మండల ప్రత్యేక అధికారులు వారి పర్యటనలో ఎరువుల దుకాణాలను పరిశీలించాలని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు పి. మధుసూదన్, శ్రీనివాస్, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






తరంగాలు
Tharangalu Daily News Paper

# అరుదైన వ్యాధి బారిన పడిన అదా శర్మ..

## చాలా ఇబ్బంది పడుతున్నానంటూ ఎమోషనల్ఓ



టాలీవుడ్‌లో హీరోయిన్ గా నటించిన చాలా మంది బాలీవుడ్ లో సినిమాలు చేసి అక్కడ సక్సెస్ అయ్యారు. అలాంటి వారిలో అదా శర్మ . డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన హార్ట్ ఎటాక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. తొలి సినిమాతోనే తన క్యూట్‌నెస్‌తో ఆకట్టుకుంది. ఈ సినిమా ఆడియన్స్ ను ఆకట్టుకోకపోయినా.. ఈ బ్యూటీ తన అందంతో మంచి మార్కులు కొట్టేసింది. కానీ టాలీవుడ్ అదా శర్మ అంతగా సక్సెస్ కాలేదు. హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. దాంతో సెకండ్ హీరోయిన్ గా కొన్ని సినిమాల్లో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది మొనీమధ్య ది కేరళ స్టోరీస్ అనే సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమా పలు వివాదాల్లో చిక్కుకున్నప్పటికీ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అలాగే అక్కడ పలు సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంది అదా శర్మ. ఆతర్వాత బస్తర్ (ది నక్సల్ స్టోరీ) అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ బ్యూటీ ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రకరకాల ఫోటోలు , వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ షాకింగ్ కామెంట్స్ చేసింది. అదా శర్మ అరుదైన వ్యాధితో బాధపడుతున్నా అని చేపి షాక్ ఇచ్చింది. పీరియడ్స్ కారణంగా తాను చాలా ఇబ్బంది పడతాను అని తెలిపింది. ఇందుకు కారణం కూడా చెప్పింది. తన హెల్త్ ఇష్యూలకు కారణం తను సినిమాల కోసం చేసిన డైటింగ్ లు అంటోంది ఈ ముద్దుగుమ్మ. కేరళ స్టోరీ సినిమాలో కాలేజీ అమ్మాయిలా కనిపించాలి అందుకోసం బరువు తగ్గాను.. ఆతర్వాత బస్తర్ సినిమా కోసం బరువు పెరిగాను. ఇందుకోసం చాలా డైటింగ్ చేశా.. బరువు తగ్గడం, మళ్లీ పెరగడం, ఆ తర్వాత తగ్గడం వల్ల నా శరీరంలో చాలా మార్పులు వచ్చాయి. దీని వల్ల అనారోగ్యంకు గురయ్యాను. దాంతో నాకు ఎండోమెట్రియోసిస్ సమస్య వచ్చింది. ఈ వ్యాధి వల్ల చాలా ఇబ్బంది పడుతున్నా.. పీరియడ్స్ నాన్‌స్టాప్‌గా కొనసాగుతూ ఉంటుంది. దాదాపు 48 రోజుల పాటు బ్లీడింగ్ అవుతుంది. దాంతో చాలా ఇబ్బందిపడుతున్నా అని తెలిపింది అదా శర్మ. ఇప్పుడు ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్

## బాలయ్య జన్మదినం సందర్భంగా స్పెషల్

ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుంటారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ-బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.



# మనసులో మాట చెప్పేసిన రకుల్

ఇండియన్ 2 సినిమాలో ఓ హీరోయిన్‌గా నటిస్తున్నారు రకుల్ ప్రీత్ సింగ్. ఇందులో హీరో సిద్ధార్థ్‌కు జోడీగా నటిస్తున్నారీమె. తాజాగా ఇండియన్ 2 సినిమాలో తన పాత్ర గురించి చెప్పుకొచ్చారు రకుల్. ఈ సినిమాలో తన కారెక్టర్‌ను శంకర్ తీర్చిదిద్దిన తీరు అద్భుతం అని.. ఎవరికీ తలొంచని అమ్మాయిగా ఇందులో నటిస్తున్నట్లు తెలిపారు రకుల్. తన నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రనే ఇందులో చేస్తున్నట్లు తెలిపారు ఈ బ్యూటీ.

# సోలో లైఫే సో బెటర్ అంటున్న శ్రుతిహాసన్..

## అమ్మడిలో ఇంత చేంజ్.?



సోలో లైఫే సో బెటర్ అనే మాటలో ఇంత ఆనందం దాగి ఉంటుందా? వారెవా.. ఇన్నాళ్లూ దీన్నెందుకు మిస్ అయ్యాను.. అంటూ సోలో లైఫ్‌ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు హాసన్ డాటర్ ంబరాలు అంటే.. అదేదో మామూలుగా కాదు.. సంగీతంతో కలిపి.. యస్.. యాక్టింగ్, మ్యూజిక్ రెండు కళ్లు అంటూ శ్రుతి చెబుతున్న బోలెడన్ని కబుర్లు మనం కూడా వినేద్దాం పదండి.. కమల్‌హాసన్ నటించిన దశావతారం సినిమాతో సంగీత దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వాల్సింది శ్రుతిహాసన్. కమల్‌హాసన్ అప్పుడు ఎంతగానో ఎంకరేజ్ చేసినా, శ్రుతికి కాన్ఫిడెన్స్ లెవల్స్ అంతగా లేకపోవడంతో దూరం దూరంగా ఉన్నారట ఈ విషయాన్ని చాలా సార్లు కమల్ హాసనే చెప్పారు. అయితే ఇప్పుడు మాత్రం కమల్‌తో కలిసి కాన్ఫిడెంట్‌గా ముందుకు వచ్చేస్తున్నారు శ్రుతి. రీసెంట్‌గా లోకేష్ కనగరాజ్‌తో కలిసి శ్రుతి చేసిన వీడియో సాంగ్‌కి లిరిక్స్ రాసింది కూడా కమల్‌హాసనే అంతే కాదు, ఇండియన్2 మ్యూజిక్ ఈవెంట్‌లోనూ స్పెషల్ పెర్ఫార్మ్ చేశారు శ్రుతి. చిన్నప్పటి నుంచి తన సంగీతాన్ని ఎంతో ఇష్టంగా వినే కమల్‌హాసన్ ఈవెంట్‌లో ఇలా పెర్ఫార్మ్ చేయడం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్‌గా అనిపిస్తోందని హ్యాపీనెస్‌ని షేర్ చేసుకున్నారు శ్రుతి. తన లైఫ్ లోకి ఫస్ట్ వచ్చింది మ్యూజిక్ అని, ఆ తర్వాతే సినిమాలు, నటన వచ్చాయని అంటున్నారు మిస్ హాసన్. ఫ్యూచర్‌లోనూ సినిమాలకు ఎంత ఇంపార్టెన్స్ ఇస్తానో మ్యూజిక్‌కీ అంతే ఇంపార్టెన్స్ ఇస్తానని అంటున్నారు నటి శ్రుతి. ప్రస్తుతం మరో రిలేషన్‌షిప్‌లోకి ఎంటర్ అయ్యే ఉద్దేశం లేదని స్ట్రాంగ్‌గా చెప్పేశారు ఈ బ్యూటీ.

# అమెరికాలో విజయ్ సందడి



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ అమెరికాలో సందడి చేశారు. ఈ యంగ్ హీరోకు అంతర్జాతీయ స్థాయిలో అభిమానులున్న సంగతి తెలిసిందే. అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. విజయ్ ను చూసిన అక్కడి అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'అమెరికా లో విజయ్ క్రేజ్' అంటూ నెటిజన్లు వాటిని షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఫ్యామిలీ స్టార్'తో పలకరించిన ఆయన త్వరలోనే మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఓ చిత్రం తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో విజయ్ (÷ఎతితీజా ఆ।ల।సజీనీనిటజీ) గూఢచారి పాత్రలో కనిపించనున్నాడు. అలాగే రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. వీటితో పాటు రాహుల్ సంకృత్యాన్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా ఇది రానుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**